

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి శుక్రవారం సంగారెడ్డిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో

ముత్యాల ముగ్గుల పోటీ

- నేడు మెదక్ జిల్లా గూడూరు, శివ్వంపేటలో..
- రేపు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో నిర్వహణ
- యువతులు, మహిళలందరికీ ఆహ్వానం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, జనవరి 4: సంక్రాంతి సందర్భంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన ఆధ్వర్యంలో రేపు (ఆదివారం) గుమ్మడిదలలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు మొదలయ్యే ఈ ముగ్గుల పోటీలకు స్థానిక స్పాన్సర్‌గా పులిగిల్ల ఫౌండేషన్ చైర్మన్ పులిగిల్ల ప్రకాశంచారి వ్యవహరిస్తున్నారు. పోటీలలో పాల్గొనే మహిళలు ఉదయం 9 గంటల వరకే వేదిక వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. మొదటి బహుమతి రూ.6వేలు, రెండో బహుమతి రూ.4 వేలు, మూడో బహుమతి రూ.3 వేలు అందజేయడం జరుగుతుంది. పోటీల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి ఇస్తారు.

నేడు మెదక్ జిల్లాలో..

మెదక్ జిల్లాకు సంబంధించి ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్‌బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన నేడు (శనివారం) మెదక్ జిల్లా గూడూరు, శివ్వంపేటలో జరగనున్నాయి. స్థానిక స్పాన్సర్‌గా శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ వ్యవహరిస్తున్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ఉదయం 9 గంటల వరకు వేదిక వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. మొదటి బహుమతి రూ. 6వేలు, రెండో బహుమతి రూ. 4 వేలు, మూడో బహుమతి రూ. 3 వేలు అందజేస్తారు. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతి ఇవ్వనున్నారు.

నిబంధనలు..

- ముగ్గుల పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ఎన్ని చుక్కలు.. ఎన్ని వరుసలో చెప్పగలిగేలా ఉండాలి.
- ముగ్గు పిండి, రంగులు.. తదితర సామగ్రిని పోటీదారులే తెచ్చుకోవాలి.
- ముగ్గు వేయడానికి 2 గంటల సమయం ఇస్తారు.
- ముగ్గును చేతితోనే వేయాలి. జల్లెడ ఉపయోగించడానికి మాత్రం అనుమతి ఉంటుంది.
- ముగ్గుల్లో గొబ్బెమ్మలను, బతుకమ్మలను అమర్చవచ్చు. అవి తప్ప ఇతరత్రా వస్తువులను ఎక్కువగా అమర్చకూడదు.
- ముగ్గుకు అదనపు అందం ఇవ్వడానికి ఇతర వస్తువులను వాడాలి కానీ వస్తువులనే ప్రధానాంశంగా చేసుకోకూడదు.
- **మిగతా వివరాల కోసం ముగ్గుల పోటీకి సంబంధించిన ప్రకటనను చూడొచ్చు.**

రాజకీయ జీవితాన్నిచ్చిన అందోలు..

తల్లిలాంటి జోగిపేట

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.. ప్రజల రుణం తీర్చుకుంటా
- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

జోగిపేట, జనవరి 5: రాజకీయ జీవితాన్నిచ్చిన అందోలు నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. జోగిపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోగిపేట పట్టణం తనకు తల్లిలాంటిదని అన్నారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని తెలిపారు. పదేళ్లుగా నియోజకవర్గం అన్నిరంగాల్లో వెనుకబడిందని, సమస్యలను పరిష్కరించి నంబర్‌వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని, వారికి కావాల్సిన సంక్షేమ పథకాలను అందించడానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షమ ఫలాలు అందజేస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వ యంత్రాంగమే వార్డులు, గ్రామాలకు వెళ్లి ప్రజల నుంచి అర్జీలను తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వం అమలు చేయబోయే ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం మంత్రిని కౌన్సిలర్ చిట్టిబాబు దంపతులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.



జోగిపేటలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న మంత్రి దామోదర్

తొమ్మిదిన్నరేళ్ల అనంతరం ప్రజల పాలన..

వట్‌పల్లి : తొమ్మిదిన్నరేళ్ల రాచరిక పాలన నుంచి విముక్తి పొందిన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను ప్రారంభించిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. మండల కేంద్రమైన వట్‌పల్లిలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైనవారిని ఎంపికచేసి పథకాలు అందేలా చూస్తామన్నారు. వట్‌పల్లి ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన పేర్కొన్నారు. వట్‌పల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్, 108 వాహనం, వట్‌పల్లి చౌరస్తాలో ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గొర్రెకల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు పోలీస్ శేఖర్‌ను మంత్రి పరామర్శించారు. శేఖర్ తల్లి ఇటీవల మృతి చెందగా మంత్రి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఎంపీపీ కృష్ణవేణి, సర్పంచ్ సురేఖ, ఎంపీటీసీ ఇంద్రాబాయి, సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్‌జోషి, మాజీ ఎంపీపీ పత్రి విఠల్, శ్రీకాంత్‌రెడ్డి, విశ్వాస్, మాణిక్‌గౌడ్, దిగంబర్‌రావు, గోపాల్‌రెడ్డి, నరసింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట ఏరియా ఆస్పత్రిని పరిశీలిస్తున్న మంత్రి దామోదర్

జోగిపేట ఏరియా ఆస్పత్రిలో మంత్రి తనిఖీలు

జోగిపేట, జనవరి 5: జోగిపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సందర్శించి అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రిలో వసతులను గురించి రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం దవాఖానా ఆవరణను పరిశీలించి సిబ్బందిని అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యసేవలు అందజేయాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. సమస్యలను పరిష్కరించి ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు చిట్టిబాబు, సురేందర్‌గౌడ్, శంకర్, రేఖా ప్రవీణ్, సురేష్, హరికృష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్‌గౌడ్, శరత్ బాబు, గోహెర్‌అలీ, నాయకులు శ్రీనివాస్, రాజశేఖర్, మధు, భాస్కర్, అనిల్ తదితరులు ఉన్నారు.

రమ్య కుటుంబానికి న్యాయం చేయాలి

- హైవే 44పై బంధువుల రాస్తారోకో
- పెళ్లి బృందాన్ని కారుతో ఢీకొట్టిన వ్యక్తిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్

చేగుంట, జనవరి 5: రెడ్డిపల్లి వడ్డెర కాలనీలో పెళ్లి బృందాన్ని కారుతో ఢీకొట్టిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మృతురాలు రమ్య కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు. రెడ్డిపల్లి వద్ద హైవే 44పై శుక్రవారం రాస్తారోకో చేశారు. ప్రశాంతంగా పెళ్లి వేడుకలు జరుపుకుంటుండగా కారుతో ఢీకొట్టి తమ కూతురి మృతికి కారణమైన ఉప్పు నరేందర్‌ను వెంటనే అరెస్టు చేయాలని మృతురాలి తల్లి పోచమ్మ, కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఆందోళనతో జాతీయ రహదారిపై కిలోమీటర్లమేర ట్రాఫిక్ నిలిచిపోయింది. తూప్రాన్ డీఎస్పీ యాదిరెడ్డి చేరుకుని బాధిత కుటుంబంతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పెళ్లి బృందాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో వడ్డెర కాలనీకి చెందిన ఉప్పు రమ్య (18) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని, ఉప్పు దుర్గయ్య, సంపంగి యాదగిరి, ఉప్పు సుజాత తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడు ఉప్పు నరేందర్ పరారీలో ఉన్నాడని తెలియజేశారు. నిందితుడిని అరెస్టు చేయడం కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్నొన్నారు. మరోవైపు రెడ్డిపల్లి వడ్డెర కాలనీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రామాయంపేట సీఐ లక్ష్మీబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న రమ్య కుటుంబ సభ్యులు, బంధువులు



కాలనీలో పోలీసుల బందోబస్తు



ఆందోళన చేస్తున్న రైతులు

అధికారుల అండతోనే

భూముల ఆక్రమణ

- ప్రజాపాలనలో రైతుల ఆందోళన

శివ్వంపేట, జనవరి 5: మండల పరిధిలోని కొంతాన్‌పల్లి పంచాయతీలో రైతుల భూములు ఆక్రమించిన బీఆర్ఎస్ నాయకుడికి అధికారులు అండగా నిలుస్తున్నారని రైతులు ఆందోళన చేశారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో గందరగోళం నెలకొన్నది. గ్రామసభకు ఎమ్మెల్యేతో పాటు తహీస్దార్ శ్రీనివాస్‌చారితో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు రైతులు గ్రామసభ వేదిక వద్దకు చేరుకుని అధికారులను నిలదీశారు. రాజకీయ పలుకుబడితో బీఆర్ఎస్ నాయకుడు రైతుల భూములను ఆక్రమించాడని ఆరోపించారు. న్యాయం చేయాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోగా ఆయనకే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఆందోళనతో గ్రామసభ రసాభాసగా మారింది. దీంతో కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు మధ్యలోనే వెళ్లిపోయారు. సమస్య చెప్పడానికి వస్తే ఎమ్మెల్యే, అధికారులు పట్టించుకోకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాపాలన దరఖాస్తులను

జాగ్రత్తగా నమోదు చేయాలి

- రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా నిఘా
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి కలెక్టరేట్‌లో అధికారుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి


సంగారెడ్డి రూరల్, జనవరి 5: ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో అధికారులు, డాటాఎంట్రీ ఆపరేటర్లకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. ప్రజాపాలనలో వచ్చే దరఖాస్తుల డాటాఎంట్రీ వంద శాతం కరెక్టుగా చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా పథకాల కేటాయింపు ఉంటుందని, అందుకే తప్పులు లేకుండా వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు. డాటాఎంట్రీ బాధ్యత టీం లీడర్‌దేనని, సంబంధిత కౌంటర్ ఇన్‌చార్జి సహకారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తప్పులు చేసిన ఆపరేటర్లను వెంటనే మార్చాలని సూచించారు. చివరి నిమిషంలో తొందరపడకుండా ప్రణాళికతో సజావుగా పూర్తిచేయాలని తెలిపారు. ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో నమోదు ప్రక్రియం చేపట్టాలని నిర్దేశించారు. మండలాలు, మున్సిపాలిటీల్లోని ఆపరేటర్ల సేవలను వినియోగించుకోవాలని, అవసరమయితే ప్రైవేటు ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమన్వయంతో పనిచేసి నిర్ణీత సమయంలోపు పూర్తిచేయాలని పేర్కొన్నారు. సందేహాలు ఎదురైతే జిల్లాస్థాయి కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. శిక్షణ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే, కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పౌరసరఫరాల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. రేషన్ బియ్యం బ్లాక్‌మార్కెట్‌కు తరలించకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, గడువులోపు సీఎంఆర్ అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజాపాలన కౌంటర్ల పరిశీలన

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం కొండాపూర్ మండలం గుంతపల్లి, సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి విద్యానగర్ కాలనీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. వంద శాతం పన్నులు వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో


సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల
ADVANCE BOOKING ON 9TH



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


అంజలి 70 - సికింద్రాబాద్ | కుమార్ ఎ/సి - కాచిగూడ | విమల్ 70 - బాలానగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్2 నోవు - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ		జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకట్రామ - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	పివిఆర్ ఎ/సి - నిజామాబాద్	దేవి 70ఎ/సి - జడ్చర్ల	[illegible] - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	PVN 70 - నల్గొండ	[illegible] - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	[illegible] - గోదావరిఖని	కిన్నెర 70 - కోరుట్ల	శ్రీనివాస - [illegible]	[illegible] - [illegible]
ఆనంద్ - భూపాలపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటేశ్వర - [illegible]	దేవి 70 - [illegible]	[illegible] 70 - కోదాడ
శాంతి 70 - మర్రిపెడ	సినీమ్యాక్స్ - [illegible]	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస - నర్సాపూర్	పార్థసారథి - కల్వకుర్తి
లక్ష్మీ 70 ఎ/సి - తొర్రూర్	సంగీత ఎ/సి - పెద్దపల్లి	[illegible]	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటేశ్వర 70 -
పరమేశ్వరి - కొత్తగూడెం	శారద ఎ/సి - పరిగి	శ్రీకృష్ణ 70 - [illegible]	[illegible] 70ఎంఎం - భైంసా	సిర్పూర్‌కాగజ్‌నగర్
శాంతి 70 - పాల్వంచ	విశ్వేశ్వర 70 - [illegible]	వెంకటేశ్వర 70 - గద్వాల్	విష్ణురామ - కోదాడ	మరియు
లక్ష్మీ - మహబూబాబాద్	దీప్తి - నిజామాబాద్	శ్రీమాధవి ఎ/సి - [illegible]	వెంకటేశ్వర - కోదాడ	మీ అభిమాన థియేటర్లలో

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం
తగ్గించిన టికెట్ రేట్లతో **డెవిల్** చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.10,4.30,7.10,10.40	ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30	మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45	గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10	సుధా - శాలిబండ 3.55,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15	ఐకాన్ - హైటెక్‌సిటీ 12.25,7.00,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.30,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.15,7.40,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.00,4.00,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.35,10.35	అట్రియమ్ - గచ్చిబౌలి 1.05,7.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20,7.50,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30	ఎస్2 నోవు - మల్లాపూర్ 11.50,7.00,10.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30	ఎం.పి మాల్ - కాచిగూడ 12.30,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25,3.30,6.35,9.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10	నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.35,3.40,6.45,9.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.10,7.45,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 12.50,7.35,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.45,10.45
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మూవర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.30,9.30
[illegible] 70ఎంఎం - [illegible] 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సీపురం 11.00,2.00,6.00,9.00	కృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
[illegible] 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - [illegible] 11.30,2.30,6.30,9.30	శ్రీసాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
[illegible] 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	[illegible] (ప్రతాప్) - [illegible] 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరిసిన సిద్దిపేట

● జాతీయ జోనల్ స్థాయిలో అవార్డు



సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం

సిద్దిపేట టౌన్, జనవరి 5 : కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో సిద్దిపేట మున్సిపాలిటీ మెరిసింది. జాతీయ జోనల్ స్థాయిలో లక్షకుపైగా ఉన్న జనాభా విభాగంలో అవార్డును కైవసం చేసుకున్నది. స్వచ్ఛతపై నిర్వహించిన సిటీజన్ ఫీడ్ బ్యాక్‌లో అగ్రస్థానంలో నిలిచి జాతీయస్థాయిలో గుర్తింపును సొంతం చేసుకున్నది. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు, అధికారుల కృషి వల్లే మరోసారి జాతీయ స్థాయిలో సిద్దిపేటకు స్వచ్ఛ సర్వేక్షణ్ జోనల్ స్థాయిలో అవార్డు వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులకు అభినందనలు తెలియజేశారు.

ఏసీబీ అధికారులమంటూ బెదిరింపు కాల్

● దుబ్బాక మున్సిపాలిటీలో అసిస్టెంటు ఇంజనీర్‌కు కుచ్చుటోపీ

దుబ్బాక, జనవరి 5 : దుబ్బాక మున్సిపాలిటీలో పనిచేస్తున్న అసిస్టెంటు ఇంజనీర్ యాదగిరికి ఏసీబీ అధికారులమంటూ ఫోన్ చేసి దుండగులు బెదిరింపులకు పాల్పడ్డారు. 'నీపై పలు ఆరోపణలున్నాయని, రైడ్ చేయకుండా ఉండాలంటే రూ.రెండు లక్షల చెల్లించాలి' అని ఫోన్‌లో బెదిరించారు. వారి మాటలను నమ్మి అకౌంట్ నంబరుకు రూ.50వేలను పంపించారు. ఆ తర్వాత అలాగే బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో ఆయన ఆన్‌లైన్ మోసం జరిగిందని గుర్తించి 1930 టోల్‌ఫ్రీకి రిపోర్ట్ చేశారు. యాదగిరి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లైసెన్స్ లేకుండా డయాసెరిన్ తయారీ

● రూ.50 లక్షల విలువైన 236 కిలోల ఔషధం స్వాధీనం

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేకుండా తయారు చేస్తున్న డయాసెరిన్ ఔషధాన్ని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డీసీఏ) అధికారులు పట్టుకున్నారు. కీళ్ల వ్యాధుల కోసం వినియోగించే రూ.50 లక్షల విలువైన 236 కిలోల డయాసెరిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని రక్షిత్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వాహకులు ఎలాంటి లైసెన్సు లేకుండానే అక్రమంగా డయాసెరిన్‌ను తయారు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఆకస్మిక దాడుల సందర్భంగా పసుపు రంగు పౌడర్‌తో నిండిన 9 డ్రమ్ముల్లో (సీడీఈ-1 అని లేబుల్ ఉంది) డయాసెరిన్ ఔషధం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే వివిధ బ్యాచ్‌లతో తయారైన డయాసెరిన్‌ను కంపెనీ విక్రయించినట్లు తేల్చారు. డయాసెరిన్ నమూనాలను పరీక్షలకు పంపారు. నేరస్థులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డి తెలిపారు.

రేపే కొమురవెల్లిలో మల్లన్న కల్యాణం

● పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించనున్న మంత్రి కొండా సురేఖ

● ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 5: కోరమీసాల కొమురవెల్లి మల్లన్న పెండ్లి ఘడియలు సమీపిస్తున్నాయి. ఆలయ ప్రాంగణంలోని తోటబావి ప్రదేశంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ మంటపంలో మల్లికార్జునస్వామి కేతలమ్మ, మేడలాదేవీని వివాహమాడనున్నారు. మార్గశిరమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని వీరశైవాగమ శాస్త్రం ప్రకారం నిర్వహించే కల్యాణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. మల్లన్న కల్యాణానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో పాటు ప్రముఖులు హాజరుకానుండటంతో అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దేవదేవుల కల్యాణాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలిరానునండంతో ఇక్కట్లు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. శనివారం వీరశైవ పీఠాధిపతి ఉజ్జయిని సద్ధర్మ సింహాసనాధీశ్వర వీరశైవ పీఠాధిపతి సిద్ధలింగ రాజదేశి కేంద్ర శివాచార్య మహాస్వామి కొమురవెల్లికి చేరుకోనున్నారు. ఆయన పర్యవేక్షణలో కల్యాణ కైంకర్యం కొనసాగనున్నది.





మల్లన్న స్వర్ణ కిరీటం, అమ్మవార్ల మంగళసూత్రాలు, ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, తలంబ్రాలు

స్వామివారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున లాంఛనంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పట్టువస్త్రాలు, తలంబ్రాలను తీసుకురానున్నారు. అలాగే మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు.

కల్యాణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

కొమురవెల్లి మల్లన్న కల్యాణ ఏర్పాట్లను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తోటబావి వద్ద ఏర్పాటు చేస్తున్న కల్యాణవేదిక, గ్యాలరీల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మల్లన్న కల్యాణం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. కల్యాణ క్రతువుకు అన్నివిధాలా సహకరించనున్నామని, ఆలయాధికారులు, జిల్లా యంత్రాంగానికి తగిన సూచనలు చేశామన్నారు. ఆయన వెంట ఎంపీపీ తలారి కీర్తన, జడ్పీటీసీ సిలివేరు సిద్ధప్ప, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, మాజీ సర్పంచు పడిగన్నగారి మల్లేశం, నాయకులు జింకల పర్వతాలుయాదవ్, బండమీది కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

సుముహూర్తం : స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర మార్గశిర మాసం ఏకాదశి తేదీ 07-01-2024 ఆదివారం రోజున ఉదయం 10-45 గంటలకు

కల్యాణ వేదిక : కొమురవెల్లి మల్లన్న ఆలయ పరిధిలోని తోటబావి ప్రాంగణం

కన్యాదాతలు : మహదేవుని వంశస్థులైన మహదేవుని మల్లికార్జున్ దంపతులు(కేతలమ్మ, మేడలా దేవీ తరఫున)

కన్యాగ్రహీతలు : పడిగన్నగారి వంశస్థులైన పడిగన్నగారి మల్లికార్జున్ దంపతులు (మల్లన్న తరఫున) గర్భాలయంలో కన్యాదాతలు : మహదేవుని వంశస్థులైన మహదేవుని సాంబయ్య దంపతులు

గర్భాలయంలో కన్యాదాతలు : మహదేవుని వంశస్థులైన మహదేవుని సాంబయ్య దంపతులు

కన్యాగ్రహీతలు : పడిగన్నగారి వంశస్థులైన పడిగన్నగారి మల్లయ్య

ఆహ్వానితులు : ఆలయ కార్యనిర్వహణాధికారి, వీరశైవ అర్చక, యాదవపూజారుల బృందం, ఆలయ సిబ్బంది

వేద పర్యవేక్షణ : ఉజ్జయిని సద్ధర్మ సింహాసనాధీశ్వర వీరశైవ పీఠాధిపతి సిద్ధలింగ రాజదేశికేంద్ర శివాచార్య మహాస్వామి

పటిష్ట బందోబస్తు ఏర్పాటు : అడిషనల్ డీసీపీ

మల్లన్న కల్యాణం దృష్ట్యా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు అన్నారు. ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి బందోబస్తు చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు చేపట్టనున్నామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతర నిఘా ఉంటుందని, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట హుస్నాబాద్ ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ నాగరాజు ఉన్నారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకం

● *నాలుగు నెలల కాలపరిమితితో జంబో కమిటీ.. 20 మందికి చోటు*

చేర్యాల, జనవరి 5 : కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకమైంది. తొలుత కమిటీ ఏర్పాటుపై ఊగిసలాట నెలకొన్నప్పటికీ ఏడో తేదీన స్వామివారి కల్యాణం జరగనుండటంతో దేవాదాయ శాఖ 20 మందితో కూడిన జంబో కమిటిని ప్రకటించింది. శుక్రవారం రాత్రి మెమో నం.30360/ఎండోమెంట్-2/ఎ2/2023, ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీలో పర్వాటకం లక్ష్మారెడ్డి, కొమ్ము రాజేశ్వరి, అంబాల ఉమారాణి, అల్లం శ్రీనివాస్, పయ్యావుల ప్రవీణ్‌యాదవ్, బోయిని సాయికుమార్, లింగంపల్లి శ్రీనివాస్, ముస్త్యాల దామోదర్, ఎర్రబచ్చలి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, చిరుమల్ల నర్సింహులు, చీపురు భిక్షపతి, కాయిత మోహన్‌రెడ్డి, గడ్డం వీరభద్రప్ప, పాత్య శ్రీనివాస్, తాళ్లపల్లి రమేశ్, కామిడి రమణారెడ్డి, సిపిరి కిరణ్‌కుమార్‌యాదవ్, బండారు మధుసూధన్, కె.అంజయ్యయాదవ్‌కు చోటు కల్పించారు. భక్తుల వసతుల కల్పన, ఆలయాభివృద్ధి పర్యవేక్షణకే కమిటీ పరిమితం కానుంది. ఎలాంటి పాలనపరమైన నిర్ణయాలు తీసుకోరాదు. కమిటీ పదవీకాలం నాలుగు నెలలపాటు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సాధారణంగా కమిటీలో అత్యల్పంగా 9, అత్యధికంగా 14 మందికి చోటు కల్పించేవారు. కానీ సుమారు 15 ఏళ్ల అనంతరం మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 20 మందితో జంబో కమిటీని నియమించారు.

సంగారెడ్డి జీజీహెచ్‌లో 2డీ-ఎకో కష్టాలు!

● ఇబ్బందులు పడుతున్న రోగులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 5 : సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 2డీ-ఎకో స్కానింగ్ సేవలు పొందేందుకు రోగులకు కష్టాలు తప్పడం లేదు. స్కానింగ్ తీసే సిబ్బంది ఎప్పుడొచ్చి, ఎప్పుడెళ్తారో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఫలితంగా రోగులకు మాత్రం నిరీక్షణ తప్పడం లేదు. చేసేదీ లేక కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు.

కార్డియాలజిస్ట్, ఇంకో వైద్యుడు ఉన్నా అంతే!

జీజీహెచ్‌లోని కార్డియాలజీ ఐసీయూ విభాగంలో 2డీ-ఎకో స్కానింగ్ తీసేందుకు కార్డియాలజిస్టును నియమించారు. ఆయన లేనపుడు మరో వైద్యుడు 2డీ-ఎకో స్కానింగ్ తీస్తుంటారు. అయితే వీరిద్దరూ ఎప్పుడొచ్చి, ఎప్పుడెళ్తారో తమకే తెలియదని తోటి వైద్య సిబ్బంది చెప్పడం గమనార్హం. ఒంటి గంట దాటిందంటే 2డీ-ఎకో స్కానింగ్ కేంద్రం మూసేస్తున్నారు. మళ్లీ మరుసటి రోజు రావాల్సిందేనని రోగులు, సిబ్బంది పేర్కొంటున్నారు.మరో విచిత్రమేమిటంటే అత్యవసరంగా ఎవరికైనా 2డీ-ఎకో స్కానింగ్ తీయాల్సి వస్తే బయటికి పంపలేక సాధారణ ఈసీజీని టెక్నిషియన్‌తో తీయించి రిపోర్టు ఇస్తున్నారు. 2డీ-ఎకో స్కానింగ్ కోసం ఈ ఆస్పత్రిలో కొన్ని నెలలుగా అవాంతరాలు ఎదురవుతున్నాయి. స్కానింగ్ తీసే డాక్టర్లు సెలవులో ఉండడం, ఉన్నా సక్రమంగా రాకపోవడం వంటి సంఘటనలు ఉన్నాయి. ఫలితంగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం గుండె. అలాంటి గుండె జబ్బు ఏంటో తెలుసుకునేందుకు సకాలంలో 2డీ-ఎకో తీస్తేనే రోగం తెలుస్తుంది. తద్వారా వైద్య సేవలందించేందుకు ఆస్కారం ఉంటుంది. ఆలస్యమైతే ప్రాణానికే ప్రమాదం పొంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2డీ-ఎకో స్కానింగ్ సేవల్లో జరుగుతున్న అవాంతరాలను ఆస్పత్రి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి ఉన్నది. అంతే కాకుండా 24 గంటలు సేవలందించేలా అనుభవం కలిగిన టెక్నిషియన్‌ను పర్మనెంట్‌గా నియమించాలని రోగులు వేడుకుంటున్నారు.



2డీ-ఎకో స్కానింగ్ కోసం వేచిచూస్తున్న రోగులు

తప్పులు దొర్లకుండా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

● ఈ నెల 17 వరకు ప్రక్రియ పూర్తి చేయాలి

● మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



మెదక్ అర్బన్, జనవరి 5: ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లకు డాటా ఎంట్రీపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో 425 మంది, మున్సిపాలిటీల్లో 55 మందితో బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందంలో ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్, ఒక పంచాయతీ సెక్రటరీ, దరఖాస్తు కౌంటర్ ఇన్‌చార్జి ఉంటారని కలెక్టర్ తెలిపారు. 319 మంది ప్రభుత్వ, 161 మంది ప్రైవేటు డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క కంప్యూటర్ ఆపరేటర్ 500 దరఖాస్తులను ఎంట్రీ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 17 వరకు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఒక్కటి గల్లంతు కాకుండా పూర్తి జాగ్రత్త వహించి భద్రపరచాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, డీపీవో సాయిబాబా, ఈడీఎం సందీప్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

చైనా మాంజా మహా డేంజర్

● వద్దన్నా పతంగుల ఎగురవేతలో వాడకం

● నిషేధించినా విచ్చలవిడిగా అమ్మకాలు

● పెరిగిన గాలిపటాల ధరలు

మెదక్, జనవరి 5 : సంక్రాంతి పండుగ వస్తోందంటే చాలు చిన్నాపెద్దా పతంగులను ఎగురవేసేందుకు ఆసక్తి చూపిస్తారు. ఇప్పటికే సెలవు దినాల్లో పతంగులను ఎగురవేస్తూ సందడి చేస్తున్నారు. అయితే పతంగులను ఎగరవేసేందుకు వినియోగించే చైనా మాంజాపై నిషేధం ఉన్నప్పటికీ పలుచోట్ల విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు.

మాంజాతో ముప్పు

చైనా మాంజా ప్లాస్టిక్, నైలాన్, సింథటిక్ దారానికి గాజుపొడి, కొన్ని రసాయనాలను అద్ది తయారు చేస్తారు. తక్కువ బరువుతో దృఢంగా ఉండడంతో ఈ రకం మాంజా పట్ల మక్కువ చూపుతున్నారు. అయితే పతంగులు తెగి ఈ మాంజా చెట్లకు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు వేళాడుతున్నది. ఈ మాంజా చుట్టుకుని పక్షులు, మూగజీవాలతో పాటు మనుషులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అక్కడక్కడ మురుగు కాల్వల్లోనూ ఈ దారం పేరుకుపోతున్నది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం ఈ మాంజాను ప్రభుత్వం నిషేధించింది. ఈ చట్టం ప్రకారం చైనా మాంజా అమ్మినా, వినియోగించినా శిక్షార్హులు. జైలుశిక్షతో పాటు రూ.లక్ష వరకు జరిమానా విధించవచ్చు. అయినా అవగాహన లేక కొందరు, ఇతర మాంజాలు దొరకక ఇంకొందరు, కావలనే మరికొందరు చైనా మాంజానే వినియోగిస్తున్నారు. పూర్తిగా వాడకపోవడమే పర్యావరణానికి శ్రేయస్కరమని నిపుణులు చెబుతున్నారు.

హైదరాబాద్ నుంచి దిగుమతి

చైనా మాంజాను హైదరాబాద్ నుంచి స్థానిక వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో హోల్‌సేల్ వ్యాపారులు అక్రమ మార్గాల్లో దీనిని దిగుమతి చేసుకుంటున్నారని సమాచారం. పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులకు చైనా మాంజా సరఫరా అవుతుందని తెలుస్తోంది. దొంగచాటుగా తెప్పించుకుంటున్న వ్యాపారులు జిల్లాలో గుట్టచప్పుడుకాకుండా విక్రయిస్తున్నారు. స్థానికంగా అధికారులు నిఘా పెంచాల్సిన అవసరమున్నది.



పెరిగిన పతంగుల ధరలు

ఈ ఏడాది మార్కెట్‌లో గాలిపటాల ధరలు పెరిగాయి. ప్రతీ ఏడాది పేపర్ రేట్లు హెచ్చవడం మూలంగా గాలిపటాల ధరలూ పెంచాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. గతేడాది సంక్రాంతి సీజన్‌లో రూ.పదికి విక్రయించిన చిన్నసైజ్ పతంగి ఈసారి రూ.ఇరవైకి అమ్ముతున్నారు. ఇక పెద్దసైజ్ పతంగుల ధరలు, దేశవాళీ మాంజా(పోటీలకు వాడే ప్రత్యేక దారం), దారాన్ని చుట్టే చరఖా ధరలూ రెట్టింపయ్యాయి.

జాగ్రత్తలు పాటించాలి

పతంగులను మైదాన ప్రాంతాల్లో మాత్రమే ఎగరవేయాలి. ఒకవేళ భవనాలపై చుట్టూ పిట్టగోడ ఉంటేనే పతంగలను ఎగరవేయడం శ్రేయస్కరం. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, తీగలపై గాలిపటాలు పడిన సందర్భాల్లో వాటిని దక్కించుకునే ప్రయత్నం చేయకూడదు. చైనా మాంజాకు బదులుగా స్థానికంగా ప్రమాదరహిత రసాయనాలు, ముడివస్తువులతో తయారుచేసిన లోకల్ మాంజాను వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

వీఆర్‌ఏలకు ఎంప్లాయీ ఐడీలు

● కసరత్తు ప్రారంభించిన ట్రెజరీశాఖ

● పది రోజుల్లో అందేలా చర్యలు

మెదక్ అర్బన్, జనవరి 5: ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు అయిన వీఆర్‌ఏల నిరీక్షణ ఫలించింది. ఆరునెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఎంప్లాయీ ఐడీల జారీకి సర్కార్ బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు గురువారం ట్రెజరీ అధికారులు ఐడీలు, ప్రాన్ నంబర్ల జారీ కసరత్తు ప్రక్రియను ప్రారంభించారు.

జిల్లాలో 617 మంది ఉద్యోగులు

రెవెన్యూ శాఖలో వీఆర్‌ఏగా పని చేస్తున్న వారిని ఉద్యోగులుగా గుర్తించిన గత బీఆర్‌ఎస్ సర్కార్ వివిధ శాఖల్లో వారిని సర్దుబాటు చేసింది. విద్యార్హతల ప్రకారం జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లు, అటెండర్లు తదితర పోస్టుల్లో మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యా, వైద్య, రెవెన్యూ శాఖల్లో సర్దుబాటు చేసింది. ఆరునెలలుగా వారు సేవలందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 617 మంది ఉద్యోగులు ఉన్నారు. 114 మంది జూనియర్ అసిస్టెంట్లు, 65 మంది రికార్డు అసిస్టెంట్లు, 438 మంది లాస్ట్ గ్రేడ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం వారికి ఎంప్లాయి ఐడీలు కేటాయించకపోవడంతో వేతనాలు అందని పరిస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలని కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. వీఆర్‌ఏల దీనస్థితిని గుర్తించిన ప్రభుత్వం సర్దుబాటు అయిన ఉద్యోగులందరికీ ఎంప్లాయి ఐడీలను జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఉద్యోగుల సమగ్ర సమాచారాన్ని దరఖాస్తుల ద్వారా స్వీకరించిన ట్రెజరీ అధికారులు వాటిని సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. పది రోజుల్లోగా ఎంప్లాయి ఐడీలను జారీ చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై వీఆర్‌ఏలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కసరత్తు ప్రారంభించాం

ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు అయిన వీఆర్‌ఏలకు ఎంప్లాయి ఐడీ, ప్రాన్ నంబర్లను జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రక్రియను ప్రారంభించాం. గురువారం కొంతమందికి ఐడీ కార్డులను జారీ చేశాం. పది రోజుల్లోగా ఉద్యోగులందరికీ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

-చిన్నసాయిలు, జిల్లా ట్రెజరీ అధికారి, మెదక్

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- దరఖాస్తులు పరిశీలించిన తర్వాతే లబ్ధిదారుల ఎంపిక
- సంగారెడ్డి అదనపు కలెక్టర్ మాధురి

పుల్‌కల్, జనవరి 5: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని, దరఖాస్తులు పరిశీలించాకే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి అన్నారు. మండల కేంద్రమైన చౌటకూర్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జడ్పీ సీఈవో సీహెచ్.ఎల్లయ్యతో కలిసి ఆమె దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నిరాటకంగా కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరీరాణి, ఎంపీడీవో ఎస్‌పీ జయలక్ష్మి, ఏవో చైతన్య, సర్పంచ్ కొల్కూరి వీరమణిమొగులయ్య, సీడీసీ మాజీ చైర్మన్ బీ.సుభాష్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వర్కల రమేశ్, మాజీ ఉప సర్పంచ్ కలాలి రామాగౌడ్, నాయకులు సార గోవర్ధన్‌ముదిరాజ్, నరేందర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, ఎండీ ఖైసర్, అబేద్‌హుస్సేన్, పార్కుల రాంరెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నారాయణఖేడ్/పెద్దశంకరంపేట, జనవరి 5: పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ ఆరు గ్యారంటీ పథకాలను అందజేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ మండలంలోని జూకల్, వెంకటాపూర్, ఖేడ్ మున్సిపల్ పరిధిలోని 13 వార్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల్లో రెండింటిని ఇప్పటికే అమలు చేస్తున్నామని, త్వరలోనే నాలుగు గ్యారంటీ పథకాలు సైతం అమలులోకి వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆనంద్ స్వరూప్‌షెట్కార్, దారం శంకర్, వివేకానంద్, నర్సింలు, నాయకులు రమేష్ చౌహాన్, తాహేర్, చంద్రశేఖర్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు. పెద్దశంకరంపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, ఉప సర్పంచ్ దశరత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధుసూదన్, నాయకులు సురేందర్‌రెడ్డి, సంతోష్‌కుమార్, రాజేందర్‌గౌడ్, జనార్ధన్, దాచా సంగమేశ్వర్, పండరి, గంగారెడ్డి పాల్గొన్నారు.



పెద్దశంకరంపేటలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



చౌటకూర్‌లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

ప్రజాపాలనకు అనూహ్య స్పందన

నర్సాపూర్: ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నా బీఆర్ఎస్, బీజేపీలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, ఎంపీపీ జ్యోతిసురేష్‌నాయక్ అన్నారు. మాదాపూర్, మూసాపేట, మహ్మదాబాద్, ఎల్లారెడ్డిగూడ తండా గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో వారు పాల్గొన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను వందరోజుల్లో అమలు చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, ఎంపీటీసీ శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

చేగుంట: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. చేగుంట మండలంలోని కర్నాల్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ గ్యారంటీల ద్వారా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భీమ్లానాయక్, తహసీల్దార్ గియాఉన్నీసా బేగం, ఎంపీడీవో ఆనంద్ మేరీ, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ కుమార్, సర్పంచులు సంతోష్‌రెడ్డి, నర్సమ్మ, భాస్కర్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కొనసాగిన ప్రజాపాలన

జహీరాబాద్/జిన్నారం/ఝరాసంగం: జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపాలిటీ, ఊట్ల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్‌పర్సన్ రోజా రాణి, కౌన్సిలర్ చంద్రారెడ్డి, కమిషనర్ సంగారెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు. ఝరాసంగం మండల పరిధిలోని చీలమామిడిలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, ఏపీవో రాజ్‌కుమార్ పాల్గొన్నారు. జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రాకాలనీ, అల్లీపూర్, వెంకట రమణకాలనీ, తమ్మడ్‌పల్లి ప్రాంతాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు రాములు పాల్గొన్నారు. జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోని మల్‌చెల్మతాండ, లచ్చునాయక్‌తాండ, శేఖాపూర్, శేఖాపూర్‌తాండ గ్రామాల్లోనూ ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.



చీలమామిడిలో దరాఖాస్తులు స్వీకరిస్తున్న జహీరాబాద్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి



మాదాపూర్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు



చేగుంట మండలంలోని కర్నాల్‌పల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

ముస్లాపూర్‌లో దొంగల బీభత్సం

- 8 ఇళ్లలో బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

అల్లాదుర్గం, జనవరి 5: మండలంలోని ముస్లాపూర్‌లో గురువారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తాళాలు వేసిన ఎనిమిది ఇళ్లల్లోకి చొరబడి నగదు, బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. గ్రామస్థులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నాయకుని రామక్రిష్ణయ్య వ్యక్తిగత పనిమీద ఇంటికి తాళం వేసి వేరే గ్రామానికి వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి, ఇంట్లోని బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న ఒకటిన్నర తులం బంగారు ఆభరణాలు, రూ.10 వేల నగదును దొంగలించారు. అదేవిధంగా గ్రామంలోని గొల్లబాబు ఇంటి తాళాలు పగలగొట్టి రూ.20 వేల నగదును ఎత్తుకెళ్లారు. బండారు మార్త అనే వృద్ధురాలి ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి నగలు, నగదును చోరీ చేశారు. కూనదొడ్డి ప్రమీల ఇంట్లో వస్తువులు, నగదును చోరీ చేశారు. కుంట్ల భాస్కర్, కోట లక్ష్మణ్ హైదరాబాద్‌లో ఉండగా వారి ఇళ్లలో కూడా చోరీ జరిగింది. గొల్ల మహేష్, బీరప్ప ఇళ్ల తాళాలను కూడా దొంగలు ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం అయా ఇళ్లకు వెళ్లి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బీఆర్ఎస్‌పై బురదచల్లడం మురళీధర్‌కు తగదు

- మున్సిపల్ వైస్‌చైర్మన్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు

నర్సాపూర్, జనవరి 5: నర్సాపూర్‌లో 30ఏళ్లుగా స్థానిక ప్రజాప్రతినిధిగా ఉండి ఎలాంటి అభివృద్ధి చేయని మురళీధర్‌యాదవ్ బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉన్నదని మున్సిపల్ వైస్‌చైర్మన్‌తో పాటు బీఆర్ఎస్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం వైస్‌చైర్మన్ నయీముద్దీన్, కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, రాంచందర్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్ తదితరులు విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన మురళీధర్‌యాదవ్ బీఆర్ఎస్‌పై బురదచల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. నర్సాపూర్ పట్టణంలో అభివృద్ధే జరగలేదని అయనే అనడం విచిత్రంగా ఉన్నదన్నారు. ఆయన హయాంలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. విలేకరుల సమావేశంలో నాయకులు బాల్‌రెడ్డి, నగేష్, ఆంజనేయులుగౌడ్, నాగరాజు, రింగులప్రసాద్, రాజేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ప్రైవేటు క్లినిక్‌ల సీజ్

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: సంగారెడ్డిలోని శివాజినగర్, నాల్‌సాబ్‌గడ్డ ఏరియాల్లో వైద్య ఆరోగ్య శాఖ అనుమతి లేకుండా అక్రమంగా నడిపిస్తున్న ప్రైవేటు క్లినిక్‌లను అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం తనిఖీ చేసిన ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో గాయత్రీదేవీ సినిమా రోడ్డులోని లిమ్రా క్లినిక్, ఎస్ఎస్ డయాగ్నొస్టిక్స్, ఎస్‌వీ డయాగ్నోస్టిక్ సెంటర్లను సీజ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అనుమతి లేకుండా నడిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమెవెంట సీనియర్ అసిస్టెంట్ వి.రవి, సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల వనభోజనం

నర్సాపూర్, జనవరి 5: ఆర్టీసీ ఎండి సజ్జనర్ ఆదేశాల మేరకు నర్సాపూర్ ఆర్టీసీ డిపో ఉద్యోగులు, కార్మికులు కలిసి వనభోజనం నిర్వహించారు. శుక్రవారం డిపో ప్రాంగణంలోనే నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఆర్ఎం దైవాదీనం, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, డిపో ఇన్‌చార్జి లక్ష్మయ్య, నరేందర్, వెంకట్‌గౌడ్, అశ్వక్‌తో పాటు కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు, ఇతర సిబ్బంది అంతా కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఆర్ఎం మాట్లాడుతూ.. ఆర్టీసీలో పనిచేసే కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు కుటుంబసభ్యులుగా ఉండి సంస్థ కోసం పనిచేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

మనోహరాబాద్, జనవరి 5: మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామ శివారులో శుక్రవారం గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభించింది. ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాళ్లకల్ గ్రామ శివారులోని మీరా దాబా ఎదురుగా ఉన్న గాజులమ్మ ఆలయ సమీపంలో వృద్ధుడి మృతదేహం లభించింది. మృతుడికి సుమారు 50 సంవత్సరాల వయసు ఉంటుందని తెలిపారు. తెలిసిన వారు పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.

మూర్ఛ వ్యాధితో పొలంలో పడి కౌలురైతు మృతి

రామాయంపేట, జనవరి 5: పొలం పనిలో నిమగ్నమైన కౌలురైతు మూర్ఛవ్యాధితో బురద నీటిలో పడి మృతిచెందాడు. రామాయంపేట మండల పరిధిలోని ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెంది గోపిరాజు(46) శుక్రవారం పొలానికి వెళ్లాడు. నీరు పారించి పొలంలో దిగగా మూర్ఛ వ్యాధి రావడంతో కుప్పకూలిపోయాడు. ఆ సమయంలో ఎవరూ లేనందున ఊపిరాడక ప్రాణాలు వదిలాడు. కొద్దిసేపటి తర్వాత అటుగా వెళ్తున్న రైతులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గోపిరాజు(ఫైల్)

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూజలు

సంగారెడ్డి టౌన్, జనవరి 5: సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన చింతా ప్రభాకర్ మొదటిసారిగా క్యాంపు కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠపురం ప్రధాన అర్చకుడు కందాడై వరదాచార్యులతో పాటు పలువురు వేద పండితులు చింతా ప్రభాకర్‌ను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొంగుల రవి, కాసాల బుచ్చిరెడ్డి, గోవర్ధన్ నాయక్, నక్క నాగరాజు గౌడ్, వెంకటేశ్వర్లు, కొండల్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, డి.లక్ష్మి, మందుల వరలక్ష్మి, పెరుమాళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి అనంతరెడ్డికాలనీలో జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకుడు మహేశ్వరశర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో శుక్రవారం అనఘాశక్తి యాగ సహిత విద్యార్చనామహోత్సవం నిర్వహించారు. ఈ యాగంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ క్రాంతి

సంగారెడ్డి అర్బన్/సంగారెడ్డి రూరల్, జనవరి 5: సంగారెడ్డి కలెక్టరేట్‌లో రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) క్యాలెండర్‌ను శుక్రవారం కలెక్టర్ క్రాంతి ఆవిష్కరించారు. విద్యారంగ, ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఎస్టీయూ సంఘం ముందుండడం అభినందనీయమని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సాబేర్‌అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌కుమార్, కార్యదర్శులు హఫీజ్, జీవన్‌రాథోడ్, రమణకుమార్, విజయ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ వల్లూరి క్రాంతిని శుక్రవారం అంబేడ్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రామారావు, అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్‌రాజ్, అంబేడ్కర్ సంఘం జిల్లా నాయకులు ప్రవీణ్, నవీన్, కుమార్, కిషోర్ తదితరులు కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ, ఎమ్మెల్యే

సంగారెడ్డి టౌన్/నారాయణఖేడ్: సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతిని శుక్రవారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

●కల్హేర్/సిర్గాపూర్, జనవరి 5: సిర్గాపూర్ మండలం ఉజలంపాడ్ ప్రాథమిక పాఠశాలకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సత్యసాయిబాబా జన్మదిన వేడుకల సందర్భంగా బెంచీలను అందజేశారు.

మనోహరాబాద్ తహసీల్దార్ బదిలీ

మనోహరాబాద్, జనవరి 5: మనోహరాబాద్ తహసీల్దార్ శ్రీనివాసరావు శుక్రవారం మెదక్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. మరో ఆరునెలల్లో శ్రీనివాసరావు రిటైర్మెంట్ కానున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల విధులు అప్పగించవద్దన్న నిబంధన మేరకు బదిలీ చేశారు. మెదక్ కలెక్టరేట్‌లో పనిచేస్తున్న మన్నన్ మనోహరాబాద్ తహసీల్దార్‌గా నియమితులయ్యారు.

టేక్మాల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ధనుంజయ



టేక్మాల్, జనవరి 5: మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుమ్మరి ధనుంజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా కొండ రమేష్, ఉపాధ్యక్షులుగా కుమ్మరి నాగరాజు, పులి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా బీరప్ప, కార్యదర్శిగా కుమార్, బి.నర్సింహులు, ముఖ్య సలహాదారులుగా పులిసత్యం, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, నరేందర్, కోశాధికారిగా టి.నర్సింహులు, సభ్యులుగా రాజు, నవీన్, సుధాకర్ వసంత్, నాగరాజు, సాయిబాబా, రవీందర్, యేసు, శ్రీనివాస్, రాజేష్, రామకృష్ణ, ఆసఅఫ్ ఎన్నికయ్యారు.

టీఎల్‌జీఏ రాష్ట్ర కార్యదర్శిగా నర్సింహారెడ్డి



నారాయణఖేడ్, జనవరి 5: తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్(టీఎల్‌జీఏ) రాష్ట్ర కార్యదర్శిగా నారాయణఖేడ్‌కు చెందిన సి.నర్సింహారెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పీఆర్టీయూ భవన్‌లో నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యాంకకు. ప్రభుత్వ కళాశాలల బలోపేతం, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం, ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం, అధ్యాపకులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నర్సింహారెడ్డి తెలిపారు.

న్యాయవాదుల క్లర్కుల సంఘం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: సంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల క్లర్కుల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మూడవసారి గొల్లచెన్ను భిక్షపతి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నవాజ్‌ఖాన్, ఉపాధ్యక్షుడిగా సుధాకర్, సంయుక్త కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారిగా కృష్ణ, సలహాదారుడిగా ప్రభాకర్‌రావు, కార్యవర్గసభ్యులుగా జహంగీర్, సర్దార్, ప్రవీణ్, రాజు, వినోద్ ఎన్నికయ్యారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

సదాశివపేట, జనవరి 5: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి అయ్యప్ప దీక్షాదారులు, ప్రజలు తరలివచ్చారు. గణపతిహోమం, అభిషేకాలు, పదునెట్టాంబడి, ఇరుముడి, నవగ్రహ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో వసతుల కల్పనకు పెద్దపీట

- కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

పటాన్‌చెరు రూరల్, జనవరి 5: మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.2.98కోట్లతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులు, బడ్జెట్ కేటాయింపులపై సభ్యులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వేగంగా జనావాసాలు విస్తరిస్తున్న నేపథ్యంలో మౌలిక వసతులను కల్పించాల్సిన ప్రాథమిక బాధ్యత మున్సిపాలిటీపై ఉన్నదని చెప్పారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, వీధిదీపాలు, పార్కుల అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. కాలనీలకు దీటుగా వీకర్‌సెక్షన్ కాలనీలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ట్యాంకులు, పైపులైన్ల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఆయా వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో నిధుల కొరత లేదని, ప్రాధాన్య క్రమంలో అన్ని పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ జ్యోతిరెడ్డి, ఏఈ ప్రవీణ్, మేనేజర్ మోహన్, ఆర్వో వెంకటరామయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజన్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్చింగ్ షీట్ వాడకంతో రైతులకు ప్రయోజనం

- ఉద్యానవన శాఖ అధికారి శైలజ



రంజోల్‌లో మల్చింగ్‌షీట్ వేసిన పంటపొలాన్ని పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖ అధికారి శైలజ, సిబ్బంది

జహీరాబాద్, జనవరి 5: మల్చింగ్‌షీట్ వాడకం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఉద్యానవన అధికారి శైలజ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రంజోల్ గ్రామంలో మల్చింగ్ షీట్ వేసి సాగుచేస్తున్న రైతుల పంటపొలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు నూతన పద్ధతులను అలవర్చుకుని పంటలను సాగుచేసుకోవాలని సూచించారు. పంటలను చీడ పీడలు ఆశించకుండా ఎప్పటికప్పుడు ఎరువులను వాడాలని చెప్పారు. సేంద్రియ ఎరువుల వాడకంతో వ్యవసాయ భూమికి నష్టం జరుగకుండా ఉంటుందన్నారు. ముఖ్యంగా రైతులు పూలసాగు, కూరగాయల సాగుపై దృష్టిపెట్టాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులకు క్షేత్రస్థాయిలో పంటలసాగు సమయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆమెవెంట వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్‌కుమార్ ఉన్నారు.



కోనాపూర్ వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తల బృందం

జీవన ఎరువుల వాడకంపై అవగాహన

రామాయంపేట: జీవన ఎరువుల వాడకంపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. రామాయంపేట మండల పరిధిలోని కోనాపూర్, చిన్నతండా వ్యవసాయ క్షేత్రాల్లో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సేంద్రియ పద్ధతిలో సాగుపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గి లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. పంటల ఎదుగుదలకు, చీడపీడల నివారణకు రసాయన ఎరువులు వాడడంతో భూమి సమతుల్యం దెబ్బతింటుందని చెప్పారు. అంతేకాకుండా ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారుతుందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు.

ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గుంతలు





కవేలి, కోహీర్ గ్రామాల శివారులోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు

- వాహనదారులకు తప్పని తిప్పలు

కోహీర్ జనవరి 5: సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా నుంచి మండల కేంద్రమైన కోహీర్, బిలాల్‌పూర్, మనియర్‌పల్లి గ్రామాల మీదుగా వికారాబాద్ జిల్లా తాండూరు వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై అక్కడక్కడ పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనాలు అదుపుతప్పి పడిపోయి గాయాలపాలవుతున్నారు. కవేలి గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై ఉన్న మూలమలుపు వద్ద రోడ్డుపై ఉన్న పెద్ద గుంతను గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే నారింజ వంతెనకు ఇరువైపులా రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో నిత్యం ద్విచక్రవాహనాలు అదుపు తప్పుతున్నాయి. కోహీర్ సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ పంపు, బిలాల్‌పూర్ సమీపంలో ఏర్పడిన గుంతల కారణంగా కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలా ప్రధాన రహదారిపై అనేక ప్రాంతాల్లో గుంతలు ఏర్పడడం వల్ల నిత్యం ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతుంది. రోడ్లు భవనాల శాఖ పరిధిలోకి వచ్చే ఈ ప్రధాన రహదారి మరమ్మతును ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం పర్యవేక్షణ కూడా చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రధాన రహదారి పైన ఏర్పడిన గుంతల వద్ద ప్యాచ్ వర్కులు చేసి సమస్యను తీర్చాలని వాహనదారులు, కోహీర్ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెస్పీ ఆవిర్భావ దినోత్సవం

మాసాయిపేట జనవరి 5: మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మాసాయిపేట, మెదక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాదగిరి, చెట్లపల్లి యాదగిరి, కొమ్ము శేకులు మాట్లాడుతూ.. అనగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం మందకృష్ణ ఆధ్వర్యంలో పార్టీని స్థాపించి అలుపెరుగని పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నట్లు తెలిపారు. పేద, పీడిత, బీద వర్గాల హక్కుల రక్షణకు ఎమ్మెస్పీ ముందంజలో ఉన్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, లక్ష్మణ్, రాజు, అరవింద్, సిద్ధిరాం తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

నారాయణఖేడ్/వెల్దుర్తి/చిలప్‌చెడ్/పెద్దశంకరంపేట, జనవరి 5: అయోధ్య రామ మందిర అక్షింతలను ఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేటలోని భవానీ ఆలయంలో శుక్రవారం భక్తులకు అందజేశారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో బజరంగ్‌దళ్ మండలాధ్యక్షుడు గజం చందు ఆధ్వర్యంలో ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, పోచయ్య, తిరుపతిరెడ్డి, సంజీవగౌడ్, మైసయ్య పాల్గొన్నారు. చిలప్‌చెడ్ మండలం పరిధిలోని బండాపోతుగల్, అజ్జమర్రి, జగ్గంపేట, చిలప్‌చెడ్ గ్రామాల్లో శ్రీరామ అక్షింతలను పంపిణీ చేశారు. పెద్దశంకరంపేట మండలపరిధిలోని చీలపల్లిలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర సభ్యులు శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. మందిర నిర్మాణ నమూనా చిత్రపటం, కరపత్రాన్ని కూడా అందజేశారు.